విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

తహశీల్దారు శ్రీనివాస శర్మ బాధ్యతలు

విశాలాంధ్ర-మేడికొండూరు: మండల తహశీల్దార్‌గా కె.శ్రీనివాస శర్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తహశీల్దార్‌గా పనిచేసిన కరుణకుమార్‌పై ఏసీబీ దాడులతో పాటు మండల ప్రజల నుంచి తీవ్ర స్థాయి అవినీతి ఆరోపణలు రావడంతో బదిలీ చేశారు. కె శ్రీనివాస శర్మ గతంలో పల్నాడు జిల్లా గురజాల డివిజన్లో పనిచేసిన అను భవంతో మేడికొండూరు మండల అర్జిదారులకు ఎలాంటి అవినీతి లేని సత్వర సేవలు అందిస్తామని తెలిపారు. ప్రజలకు ఏ విధమైన రెవెన్యూ సేవలు అవసరమైన తమను సంప్రదించాలని తెలిపారు.

పేదలకు అండగా ఉండేందుకే ట్రస్టు ఏర్పాటు

విశాలాంధ్ర-చేబ్రోలు: పేదలకు అండగా ఉండేందుకే విజయలక్ష్మీ మోమెరియల్ చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేశామని చైర్మన్ ఐనా రమేష్ పేర్కొన్నారు. చేబ్రోలు పట్టణంలోని కొత్తరెడ్డిపాలెంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సుజాత ఇల్లు పూర్తిగా కాలిబుడిదై కట్టుబటలతో మిగిలారు. విషయం తెలుసుకున్న ఆయన సుజాత ఇంటికి వెళ్లి బియ్యం, నిత్యవసర సరుకులు, నగదు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తులను ఆదుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తన వంతు సహాయంగా ఈ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

చెట్ల కొమ్మలు తొలగించాలి

విశాలాంధ్ర-చేబ్రోలు: వర్షంతో చెట్టు కొమ్మలు విరిగిపడ్డి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగ జేస్తుంది. చేబ్రోలు -నారాకోడూరు గ్రామాల మధ్యలో జీబీసీ రోడ్డుపై రోడ్డు కు ఇరుపక్కల ఉన్న చెట్ల కొమ్మలు వర్షంతో విరిగి పడి ప్రమాదభరితంగా ఉన్నాయని ప్రయాణీకులు పేర్కొంటున్నారు. గురువారం సాయంత్రం కురిసిన వర్షంతో రోడ్డుపై భారీగా చెట్టు కొమ్మలు విరిగి పడ్డాయని రాత్రి సమయంలో చెట్టు కొమ్మలు కనబడక ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అర్‌అండ్ బీ అధికారులు స్పందించి చెట్లు కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు.

నేడు సింగిల్ మేజర్ సబ్జెక్టుపై అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సింగిల్ మేజర్ సబ్జెక్టుపై ఈ నెల 23వ తేదీన గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ఆడిటోరియం నందు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు సెయింట్ ఆన్స్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ రెవరెండ్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాణి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జాతీయ విద్యావిధానము-2020లో భాగంగా ఈ విద్యాసంవత్సరము నుండి రాష్ట్ర ప్రభుత్వము డిగ్రి కోర్సులు అయిన బీఎస్సీ, బీకాం, బీబీఏ, బీసీఏ నందు సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానాన్ని ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అందరూ పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవలసినదిగా తెలియజేశారు.

ట్రక్ ఆపరేటర్ భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో రైస్ కార్డు కలిగిన వారికి ఉచిత రేషన్, సరుకులు ప్రజల ఇళ్ళ వద్దకు సరఫరా చేయుటకు ఖాళీగా ఉన్న 1 ఎండియు ట్రక్ ఆపరేటర్ భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24 నుండి 27 వరకు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయములోని ఉపాసెల్ విభాగంలో దరఖాస్తును అందజేసి రశీదు పొందవలసినదిగా తెలిపారు. దరఖాస్తుకు ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము, రెండు సంవత్సరములు పైబడి జారీచేసిన డ్రైవింగ్ లైసెన్స్‌లు జతచేయాలన్నారు.

విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన షేక్ సాయిబాబు అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ గురువారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'మినరాలజీ అండ్ జియోకెమిస్ట్రీ ఆఫ్ ద సెడిమెంట్స్ ఇన్ రివర్స్ అండ్ యాష్యురీస్ అలాంగ్ ద ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలియజేసారు. యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎన్.సత్యశ్రీ, సివిల్ విభాగానికి చెందిన సీనియర్ సైంటిస్ట్ వి.పూర్ణచంద్రరావులు సంయుక్త గైడ్‌లుగా వ్యవహరించారని వెల్లడించారు. విద్యార్థి తన పరిశోధనలో భాగంగా మొత్తం 3 ఎస్‌సీఐఈ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసింది. పీహెచ్‌డీ పట్టా పొందిన షేక్ సాయిబాబును వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తదితరులు అభినందించారు.

పత్తి విత్తనాల నాట్లు ప్రారంభం

విశాలాంధ్ర-తాడికొండ : కాస్తంత ఆలస్యమైన రుతుపవనాలు రాకతో పంట పొలాలు పదునెక్కాయి. వారం రోజుల్లో మూడు దపాలు వర్షాలు పడ్డాయి. పొలాలు పదునెక్కటంతో గురువారం కూలీలు పత్తి విత్తనాలను నాటారు. ఉదయం నుంచి కూలీలు పంట పొలాలపై కనిపించారు. పత్తి విత్తనాలను నాటినందుకు కూలీలకు రైతులు రూ.750 చెల్లిస్తున్నారు.

బహిరంగ ప్రకటన

భద్రాద్రి, కొత్తగూడెంజిల్లా, కొత్తగూడెం పట్టణం,ఇంటి.నెం. 6-898/1, గణేష్ బస్తి కాపురస్తుడు అయిన షంషుదీన్ గారి కుమారుడు మహమ్మద్ ఖాజా గారి సంజాయిషీ పొంది ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అయిన మహమ్మద్ ఖాజా గారు విదేశాలలో ఉన్న సందర్భంలో వారి వ్యాపార మరియు ఆర్థిక లావాదేవీలు మరియు ఇతర లావా దేవీలు చూసుకొనుటకు వారి దగ్గర బంధువు అయిన గుంటూరు టౌను, యన్.జి.జి.ఓ. కాలనీ కాపురస్తుడు అయిన మస్తాన్ వలి గారి కుమారుడు షేక్ కరిముల్లా పేరున ది.13-08-2013, ద.నెం.21/2013 బుక్:4, కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము నందు సదరు షేక్ కరిముల్లా పేరున జి.పి.ఏ.రాయించి రిజిస్టర్‌చేయించి ఇచ్చినారు. దరిమిల నా క్లయింటు అయిన మహమ్మద్ ఖాజా విదేశీయుల నుండి తిరిగి వచ్చి వారి కార్యకలాపములు చూసుకొనుటకు, సదరు షేక్ కరిముల్లా గారి పేరున వ్రాయించి ఇచ్చిన జి.పి.ఏ. ద.నెం. 21/2013ను రద్దు పరచి ది.16-06-2023న ద.నెం.53-2023 యస్.ఆర్.ఓ.కొత్తగూడెం నందు సదరు జి.పి.ఏ.కు రద్దు దస్తావేజు రాయించి రిజిస్టరు చేయించినారు. కనుక నేటి నుండి అనగా ది.16-06-2023 నుండి నాక్లయింటు అయిన మహమ్మద్ ఖాజాకు సదరు షేక్ కరిముల్లాకు చట్టపరమైన ఎటువంటి సంబంధము లేదు. నాక్లయింట్‌కి సంబంధించిన ఆర్థిక మరియు వ్యాపార లావాదేవీలకు మరియు నాక్లయింట్‌కి సంబంధించిన స్థిర, చరాస్తులకు షేక్ కరిముల్లాకు ఎటువంటి సంబంధము కాని బాధ్యత కాని లేదు. అటులనే సదరు షేక్ కరిముల్లా నాక్లయింట్‌కి తెలియకుండా లేదా అనుమతి లేకుండా చేసే ఎటువంటి ఆర్థిక, వ్యాపార మరియు ఇతర లావాదేవీలకు నాక్లయింటు అయిన మహమ్మద్ ఖాజా ఎట్టి బాధ్యుడుకాదు. కావున తెలియజేయడమైనది.

కె.వి. శ్రీరామ్ సుబ్బారావు,
6/4 అరండల్‌పేట, గుంటూరు. సెల్: 9849187315

అటవీ భూముల సంరక్షణకు చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో అటవీ భూముల సంరక్షణకు అటవీ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటు రెవెన్యూ ఇతర శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా అటవీ రక్షణ కమిటీ సమావేశంలో సంయుక్త కలెక్టర్ రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, జిల్లా అటవీశాఖ అధికారి మహబుబ్ బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అటవీ భూముల సరిహద్దుల సమస్య పరిష్కారం కోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల సమీపంలోని అటవీ భూములు ఆక్రమణలు కాకుండా అటవీ, రవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అటవీ శాఖ నర్సరీలో ఉన్న మొక్కలను డిస్ట్రిక్ ప్లాంట్ ప్లాంటేషన్ ప్లానింగ్‌లో భాగంగా జిల్లాలోని పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయ అవరణలోను, ఉపాధి హామీ పథకం ద్వార చేపట్టే ఎవెన్యూ ప్లాంటేషన్లో, పేదలందరికీ ఇళ్ల పథకం లే అవుట్‌లలో, నివాస ప్రాంతాల్లోను పెద్ద ఎత్తున నాటేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మదుసూదనరావు, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీందర్, సర్వే శాఖ ఏడీ నాగశేషు, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

టీజేపీఎస్ కళాశాలకు నూతన యాజమాన్యం ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక టి.జె.పి.ఎస్. కళాశాలకు నూతన యాజమాన్యం ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఏ.బి.పి. మనోహర్ తెలియచేసారు. కళాశాల అధ్యక్షులుగా పి.శ్యాం సుందర్, సెక్రటరీ అండ్ కరెస్పాండంట్‌గా కె.వీర బ్రహ్మం, వాసవి విద్యా నిది కమిటీ అధ్యక్షులుగా పొట్టి సుబ్రహ్మణ్యం పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ వీర బ్రహ్మం మాట్లాడుతూ 52 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన టి.జె.పి.ఎస్. కళాశాల ఎంతో మంది విద్యార్థులకు విద్యాబోధన అందించి మంచి జీవితాలను ఇచ్చిందని ఇటువంటి గొప్ప కళాశాలకు తాను సెక్రటరీగా ఉండటం తన అదృష్టం అని చెప్పారు. సామాజిక విద్యా సేవా దృక్పథంతో ఏర్పడిన కళాశాలలో తక్కువ ఫీజులతో విద్యా బోధన జరుగుతుందని, ఇంటర్మీడియట్, డిగ్రీ, పి.జి. వంటి కోర్సులు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. అంతే కాకుండా యన్.యస్.యస్, యన్.సి.సి. స్పోర్ట్స్, ప్లేసెమెంట్స్ సెల్స్ వంటివి విద్యార్థుల అభివృద్ధికి ఎంతో దోహదం చేసేవి ఉన్నాయని, గ్రంథాలయం, వివిధ విభాగాలకు అదునాతనమైన ల్యాబ్స్ వంటివి ఉన్నాయని ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. మంచి ర్యాంకులు వచ్చిన వారికి, పేద విద్యార్థులకు సహాయ, సహకారాలు చేస్తామని ఈ అవకాశాలు వినియోగించుకుని విద్యార్థులు అభివృద్ధి చెందాలని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బాను మురళి, యన్.యస్.యస్. కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

విద్య వ్యవస్థ అస్థవ్యస్థం: కోవెలమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నాలుగేళ్లుగా విద్య వ్యవస్థ అస్థవ్యస్థంగా మారిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్య విధానాలపై గురువారం స్థానిక పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో రవీంద్ర మాట్లాడుతూ విద్య లేని వాడిని వింత పశువు అంటారు, మరి విద్యను అందించని ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని ఏమనాలో వైసీపీ నాయకులే చెప్పాలన్నారు. పనులు లేక పొరుగు రాష్ట్రాలకు వలసపోవడం చూశాం, కాని ఇప్పుడు నాణ్యమైన విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడం చూస్తున్నామని అన్నారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్ పరీక్షకు ఈ ఏడాది ఏపీ నుంచి 70వేలకు పైగా దరఖాస్తులు వెళ్లడం ప్రభుత్వ అస్థవ్యస్థమైన విధానానిని నిదర్శనమని అన్నారు. కేంద్ర ఉన్నత విద్యా శాఖ విడుదల చేసిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేం వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)- 2023లో రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ఉన్నత స్థానాలను సాధించలేకపోయాయి. గత నాలుగేళ్లుగా ర్యాంకుల్లో కిందకు పడిపోతున్న దుస్థితి. ఆంధ్ర విద్య విద్యాలయం టీడీపీ హయాంలో 29వ స్థానం నుంచి 76వ స్థానానికి దిగజారింది. ప్రభుత్వం విశ్వ విద్యాలయాలను వైసీపీ కార్యాలయాలుగా మార్చడం వలన ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేయడం మీద ఉన్న ధ్యాసలో కొంతైనా విద్యా రంగం అభివృద్ధి మీద పెట్టి ఉంటే విద్యార్థులు, విద్యా సంస్థలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఉండేవి అని అన్నారు.

యువత నైపుణ్యాలు పెంచుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: యువత నైపుణ్యాలు పెంచుకోవాలని ఎమ్మెల్సీ కె యస్ లక్ష్మణరావు అన్నారు. భారత ప్రభుత్వం క్రీడా యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువకేంద్ర గుంటూరు, హిందూ కాలేజీ గుంటూరు వారి అద్వర్యంలో యువ ఉత్సవ్ 2023లో భాగంగా యువ ఉత్సవ్ ప్రీ ఈవెంట్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భముగా యువతకు అమృత్ కాల్ యొక్క పంచ్ ప్రాణ్ అనే థీమ్‌తో పెయింటింగ్, రైటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాస, సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లక్ష్మణరావు మాట్లాడుతూ యువత వారి నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుని, వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఇలాంటి యూత్ ఉత్సవాలు చక్కటి వేదికలు అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హిందూ కాలేజీ ప్రిన్సిపాల్ పి ఎం ప్రసాద్ అధ్యక్షత వహించారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దుర్గా ప్రసాద్ అతిదులుగా పాల్గొని ప్రసంగించగా ఈ పోటీలలో విద్యార్థిని విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున ఉత్సహంగా పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండలాధ్యక్షులుగా కృష్ణారావు

విశాలాంధ్ర-మంగళగిరి : కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో గురువారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు చేతుల మీదుగా మంగళగిరి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా కొప్పాకుల కృష్ణారావు చౌదరికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎజెండాను ప్రజల వద్దకు తీసుకువెళ్ళి సంక్షేమ కార్యక్రమాలు వివరించి పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోను, కేంద్రంలోను అధికారంలోనికి తీసుకురావాలని కోరారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి 2024లో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలని, ఆయన సేవలను ప్రజలు ఉపయోగించుకుంటారని, పేద ప్రజలకు తిరుగులేని శక్తిగా భారతదేశం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోలి సాంబశివరావు, గుడిపాటి అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ కరిముల్లా సంస్మరణ సభ

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కరిముల్లా సంస్మరణ సభ గురువారం స్థానిక షాదీఖానాలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని పొన్నూరు జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాంబాబు అధ్యక్షతన ముందుగా కరిముల్లా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పత్రికారంగానికి ఎనలేని సేవలు చేసిన కరిముల్లా చిరస్మరణీయుడని కొనియాడారు. కరిముల్లాను ఆదర్శంగా తీసుకొని విలేకరిలు పత్రికా రంగంలో పేరు ప్రతిష్టలు పొందాలని సూచించారు. న్యాయవాది షేక్ బాజీ సాహెబ్, సీపీఐ నాయకుడు ఆరేటి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జక్కా శ్రీనివాస్, పొన్నూరు ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకుడు పటాన్ అహ్మద్‌తో పాటు పొన్నూరు అర్బన్ సీఐ ఎం.బాబి పాల్గొన్నారు.

సాంస్కృతిక సమ్మేళనాలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-తాడికొండ : ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు గుంటూరు నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రాష్ట్రస్థాయిలో ఏఐవైఎఫ్ నిర్వహిస్తున్న విద్య వైజ్ఞానిక, సాంస్కృత సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య కోరారు. బుధవారం పొన్నెకల్లు సీపీఐ కార్యాలయంలో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద దాడులు పెచ్చరిల్లుతున్నాయని అన్నారు. రాజకీయాలు వెర్రి తలలు వేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జాతీయ స్థాయి నేతలు, కవులు కళాకారులు హాజరుకానున్నట్లు తెలిపారు. సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్ రావు, ఏఐవైఎఫ్ నాయకులు ఎం.అరుణ్ బాబు, కోటా రామారావు, పోలా మాధవరావు, షేక్ హుస్సేన్, బాబు పాల్గొన్నారు.

కౌలు రైతు సందస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పొన్నూరు: రెండు ఎకరాల లోపు సాగు చేసే రైతు కౌలు రైతులకు రూ.20 వేలు సాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపుమేరకు పొన్నూరు నియోజకవర్గ సీపీఐ ఆధ్వర్యంలో గురువారం పొన్నూరులో సమావేశం ఏర్పాటు చేయగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి రామారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 24న గుంటూరు సిపిఐ మల్లయ్య లింగం భవన్‌లో కౌలు రైతుల సదస్సు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సదస్సుకు జిల్లాలోని కౌలు రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి రైతు 2 లక్షల 65 వేల రూపాయలు రుణభారంతో ఉన్నారని, ఆత్మహత్యలలో మన రాష్ట్ర మూడవ స్థానంలో ఉన్నదని వీరిలో అత్యధికులు పేద రైతులు, కౌలు రైతులు ఉన్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధర అశాస్త్రీయంగా ఉన్నాయన్నారు. కనీస మద్దతు ధరలకు పండించిన పంటలు రైతులు అమ్ముకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలు అమలుకు నోసుకోలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా తెలంగాణ రాష్ట్రం మాదిరి ఎకరాకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని రెండు ఎకరాల కౌలు రైతులకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, సాంబయ్య, కన్నయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

2న సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు : విజయవాడలో జులై 2న జరిగే కార్మిక సదస్సును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ గుంటూరు జిల్లా సమితి సమావేశంలో మల్లయ్యలింగంభవన్‌లో జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్ అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వెలుగూరి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ అదేవిధంగా జులై 8, 9 తేదీలలో ఒంగోలులో జరిగే యువ మహిళ శిక్షణా తరగతులను, 10, 11 తేదీలలో విశాఖ పట్టణంలో జరిగే యువ కార్మిక శిక్షణను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అంకినీడు అడ్వాన్స్ స్ట్రోక్ సెంటర్‌కు 'క్యూఏఐ' అక్రిడిటేషన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా బ్రెయిన్ స్ట్రోక్ బాధితులకు సకాలంలో అత్యాధునిక వైద్య సౌకర్యాలతో వైద్య సేవలందిస్తున్న గుంటూరు లలితా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌కు చెందిన అంకినీడు అడ్వాన్స్ స్ట్రోక్ సెంటర్‌కు గుర్తింపు పొందిన క్వాలిటీ అక్రిడిటేషన్ అండ్ ఇన్‌స్టిట్యూట్ (క్యూఏఐ) దక్కడం చాలా సంతోషంగా ఉందని ప్రముఖ సీనియర్ న్యూరాలజిస్ట్, అంకినీడు అడ్వాన్స్ స్ట్రోక్ సెంటర్ డైరెక్టర్, లలితా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.విజయ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక కొత్తపేటలో ఉన్న లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో విలేకరుల సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుంటూరులో పక్షవాత బాధితుల కోసం 1996లో రెండవ స్ట్రోక్ సెంటర్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ సెంటర్‌లో పక్షవాత బాధితులకు అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలకు పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పలు అవార్డులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ముంబాయిలో గత నెల జూన్ 17న ఓ హోటల్‌లో నేషనల్ పీడియాట్రిక్ స్ట్రోక్ సదస్సు జరిగిందని, ఈ సదస్సులో ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్, ఇండియన్ అకాడమీ ఆఫ్ న్యూరాలజీ తమ సెంటర్‌కు గుర్తింపు రావటం పట్ల ఆనందం వ్యక్తం చేసి ఘనంగా సన్మానించినట్లు ఆమె పేర్కొన్నారు. పక్ష వాతం ఏ వయస్సు వారికైనా రావచ్చని, అయితే దీనిని నూటికి 80శాతం బ్రెయిన్ స్ట్రోక్‌ను నివారించవచ్చని చెప్పారు. 35సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ సంవత్సరంలో ఒకసారి బీపీ పరీక్ష చేయించుకోవాలని, షుగర్, గుండె జబ్బులు ఉన్నవారు పక్షవాతం పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. పక్షవాతం వచ్చిందన్న సంగతిని ఐడెంటిఫై చేసిన తక్షణమే తమ సమీపంలో ఉన్న స్ట్రోక్ సెంటర్‌కు తీసుకెళ్ళాలని చెప్పారు. తమ స్ట్రోక్ సెంటర్‌లో 24గంటలూ న్యూరాలజిస్టులు, క్రిటికల్ కేర్ స్పెషలిస్టులు, ఇంట్రవెన్షనల్ న్యూరో రేడియాలజిస్ట్‌లు, ఫిజియోథెరపిస్టులు, ఎమర్జెన్సీ ఫిజీషియన్లు, నర్సింగ్ సిబ్బంది, స్పీచ్ థెరపిస్టులు, ఎమ్మారై టెక్నీషియన్లు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, డాక్టర్ భార్గవి, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ కిరిటీ, డాక్టర్ రామచంద్ర, లలితా హాస్పిటల్ జనరల్ మేనేజర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సత్వర న్యాయం కోసం జగనన్న సురక్ష

విశాలాంధ్ర-తెనాలి : నియోజకవర్గ ప్రజలందరికి సత్వరం కావలసినవి సమకూర్చటమే జగనన్న సురక్ష అని తెనాలి నియోజకవర్గ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గురువారం రామకృష్ణ కవికళాక్షేత్రంలో జగనన్న సురక్షపై వాలంటీర్లు, సెక్రటరీలకు జరుగుతున్న ముగింపు రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం సంక్షేమాన్ని ప్రజలకు చేరవేతలో అపూర్వమని అన్నారు. ప్రతి ఒక్కరిలో చక్కని భరోసా ఏర్పడి ప్రతి ఇంటి సమస్య తీర్చడమే జగనన్న సురక్ష అన్నారు. గడపగడపకు వచ్చిన ఫిర్యాదులు పరిష్కరిస్తామన్నారు. తన పనితీరుపట్ల శివ బాగా పని చేస్తాడని జగన్ అంటారని ఇదే ఊపుతో ఎన్నికల్లో ప్రతిపక్షాన్ని అవలీలగా జయిస్తామన్నారు. 11 రకాల సేవలు ఉచితంగా ఇవ్వనున్నామని కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రం, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, మరణ ధృవీకరణ పత్రం, మ్యుటేషన్ ఫర్ ట్రాన్‌సెక్షన్ మ్యుటేషన్ ఫర్ కరెక్షన్స్ ఫ్యామిలీమెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు కొత్త రేషన్‌కార్డులు, రేషన్ కార్డు విభజన వంటి సేవలు సర్వీసు ఛార్జీలు లేకుండా అందిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అత్తోట సుధారాణి, కమీషనర్ జశ్వంతరావు, యంఆర్ఓ రవిబాబు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి వీఎస్ఆర్ & ఎన్‌వీఆర్ కాలేజి ఆవరణలో జరిగిన క్రికెట్ టోర్న మెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులను మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అభినందించారు. ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి చరిత్రలో కావేటి యలమందరావు చారిటబుల్ ట్రస్ట్ కృష్ణ బలిజ సంఘం కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేశా యన్నారు. అదేరీతిలో ప్రజలకు ఏ సమయంలో ఏ అవసరం వచ్చినా ఈ సంఘం నిర్విరామ కృషి చేస్తుందన్నారు. చలివేంద్రం ద్వారా ఎండాకాలంలో ప్రజలకు మంచినీటిని అందజేసి దాహార్తిని తీర్చారన్నారు. ఈ కార్యక్రమాలు నిర్వహించిన మద్దినేని కిరణ్, సతీష్, గోపినాథ్, సాయి, మస్తాన్, యశ్వంత్, తేజలను అభినందిస్తూ భవిష్యత్తులో క్రికెట్‌కు తెనాలికి మంచి పేరు సముపాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కృష్ణ బలిజ సంఘం క్రికెట్ కమిటి, యువత, పెద్దలు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనులకు మోక్షం

విశాలాంధ్ర-దుగ్గిరాల : ఎమ్మెల్యే ఆర్కే చొరవతో ఎట్టకేలకు పెనుములి ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు మోక్షం లభించింది. గతంలో పెనుమూలి గ్రామంలోని ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ భవనం స్లాబ్ పోసి అనివార్య కారణాల వల్ల పూర్తి కాకుండానే వదిలిపెట్టడంతో అప్పటినుంచి భవనం నిరుపయోగంగా మారింది. పెనుమూలి గ్రామంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆర్కేకు స్థానిక నాయకులు కమ్యూనిటీ హాల్ పరిస్థితి తెలుపగా ఆయన ఆ భవనాన్ని పరిశీలించి తన సొంత ఖర్చులతో మిగిలిన పనులను పూర్తి చేస్తానని హామీ ఇవ్వడమే కాకుండా మరుసటి రోజే పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం పెనుమూలి ఎంపీటీసీ సభ్యులు షేక్ సల్మా, వార్డ్ మెంబర్ బెజవాడ నాగరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు బన్నారావూరి రాంబాబు, వైసీపీ నాయకులు అబ్దుల్ నజీర్ తదితరులు టెంకాయలు కొట్టి పనులు ప్రారంభించారు.

यूनियन बैंक Union Bank of India
కొత్తపేట బ్రాంచి,
హెచ్.నెం.12-12-83, ఓల్డ్‌క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు. ఫోన్: 0863-2263445
E-Mail: ubin0564087@unionbankofindia.bank

ఋణగ్రహీతకు అమ్మకము గురించిన నోటీసు (30 దినముల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 6(2)/8(6)) ప్రకారం

From : చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు.
To: ఋణగ్రహీత(లు) : 1) శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు, తండ్రి : బుచ్చిరాజు, డోర్ నెం.20-22-135, 1వ లైను, పోస్టల్ కాలనీ, ఆలా హాస్పిటల్ దగ్గర, అమరావతి రోడ్డు, గుంటూరు-522002, తనఖాదారు(లు): 2) శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు, తండ్రి : బుచ్చిరాజు, డోర్ నెం.3-63, ఆరెమండ గ్రామం, పొన్నూరు మండలం, [illegible]
స్థలం : గుంటూరు
తేది : 22-06-2023
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు.

यूनियन बैंक Union Bank of India
కొత్తపేట బ్రాంచి,
హెచ్.నెం.12-12-83, ఓల్డ్‌క్లబ్ రోడ్, కొత్తపేట, గుంటూరు. ఫోన్: 0863-2263445
E-Mail: ubin0564087@unionbankofindia.bank

ఋణగ్రహీతకు అమ్మకము గురించిన నోటీసు (30 దినముల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూలు 6(2)/8(6)) ప్రకారం

From : చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు.
[illegible]
స్థలం : గుంటూరు
తేది : 22-06-2023
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తపేట బ్రాంచి, గుంటూరు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-శావల్యాపురం: మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పేరుమీన శీతారామయ్య గురువారం తెలిపారు. కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 11గంటలకు ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొంటారని తెలియజేశారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు సమావేశానికి హాజరవ్వాలన్నారు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పూర్తి సమాచారంతో సమావేశాలకు హాజరు కావాలని అదేశించారు. ప్రజా ప్రతినిధులు గ్రామాలలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని ఆయన సూచించారు.

క్విజ్ పోటీల్లో ఒప్పిచర్ల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కారంపూడి: కారంపూడి, దుర్గి రెండు మండలాల స్థాయిలో రిజర్వ్ బ్యాంకు అఫ్ ఇండియా వారు నిర్వహించిన అఖిల భారత స్కూల్ క్విజ్ - 2023 పోటీల్లో ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి చదువుతున్న బోల్నేడి హరిప్రియ, బేతపూడి మనోజ్ఞలు ప్రథమ స్థానంలో నిలిచి ఐదు వేల రూపాయల ప్రోత్సాహక నగదు పొందారని పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ సులక్షణ తెలిపారు. విజేతలు అయిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే క్విజ్ పోటీలలో పాల్గొంటారన్నారు. పాఠశాలలో విద్యార్థులకు జరిగిన అభినందన సభలో ఉపాధ్యాయులు లక్ష్మీ ప్రసన్న, అషా, నిర్మల, రమాదేవి, దుర్గా దేవి, వెంకాయమ్మ, ప్రీతి, హనుమంతు రావు, అంజిరెడ్డి, కిరణ్ కుమారి, చిన్న రత్తయ్య, సంధ్యా రాణి, రాజ్ కుమార్, గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

ది ఆటోగ్రాఫ్స్ శీర్షికతో హిమాలయా బేబీకేర్ క్యాంపెయిన్

గుంటూరు: శిశు సంరక్షణ, శ్రేయస్సు విభాగంలో ప్రసిద్ధి చెందిన బ్రాండ్ హిమాలయ బేబీకేర్, విలువైన పితృత్వానికి మద్దతు ఇస్తూ వేడుక చేసుకోవలసి ప్రాముఖ్యతకు పెద్దపీట వేసే లక్ష్యంతో హృదయాన్ని కదిలించే క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. బ్రాండ్ ఆటోగ్రాఫ్ పేరిట ఒక ఆలోచనాత్మక వీడియోను విడుదల చేసింది. ఇది తండ్రీ బిడ్డల మధ్య విడదీయలేని కచ్చితమైన అనుబంధాన్ని వర్ణిస్తుంది. తండ్రి ప్రేమ, త్యాగాలు, పోరాటాలను చూపిస్తూ, నాన్నంటే ఏమిటో చెప్పే సారాంశాన్ని అందంగా చిత్రీకరించారు. తండ్రులందరికీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ హిమాలయా బేబీకేర్ సందేశంతో ఇది ముగుస్తుందని హిమాలయా వెల్‌నెస్ కంపెనీ బేబీకేర్ బిజినెస్ హెడ్ ఎన్.వి.చక్రవర్తి పేర్కొన్నారు.

నవోదయకు నలుగురు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్ల కేరళ మోడల్ స్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు నవోదయ విద్యకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ గెల్లి గాలిరెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలో తమ పాఠశాలకు చెందిన పోలిశెట్టి త్రినాథ్, నారే కీర్తి, అంగలూరి శ్రీభవ్య, తోడేటి అభిషేక్ లు ఉత్తీర్ణులైనారని అన్నారు. వారు నవోదయ 6వ తరగతి ప్రవేశానికి ఎంపికైనారని అన్నారు. ఈ విధంగా తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం నవోదయ పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ మార్కులు రావటానికి , విద్యార్థులు ఎంపికకు కృషిచేస్తున్న ఉపాధ్యాయులును ప్రిన్సిపాల్ గాలిరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

విత్తన డీలర్లకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-దుర్గి: స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల వ్యాపార డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయాధికారి. వై.అమీర్ రెడ్డి మాట్లాడుతూ ఎరువుల ఇన్ వాయిస్ నందు డీ ఫారమ్‌లు ఇన్ కోల్డ్ చేసుకోవాలని సూచించారు. ప్రతి నెల 1వ తేదీన పురుగు మందుల స్టాక్ రిపోర్ట్, ప్రతివారం విత్తనాలు స్టాక్ రిపోర్ట్‌లు కార్యాలయంలో అందజేయాలని చెప్పారు. పురుగు మందుల వ్యాపారం నందు తమ వద్ద గల స్టాక్ సంబంధించి పీసీలు ఉంచుకోవాలన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చండి

విశాలాంధ్ర-కారంపూడి: స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆర్అండ్‌బి రోడ్డు భారీగా గుంతలు పడి వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందికరంగా ఉందని సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని రోడ్లు ఎటు చూసినా గుంతల మయమై ఉన్నాయని బస్టాండ్ సెంటర్, వినుకొండ రోడ్డు బ్రిడ్జి, మాచర్ల రోడ్డులో స్టేట్ బ్యాంకు సెంటర్ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని అన్నారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గత పది రోజులుగా కారంపూడిలో గడపగడ పకు కార్యక్రమం చేస్తున్నా గాని గుంతలను పూడ్చిన పాపాన పోలేదని అన్నారు. ఈ గుంతల వలన ట్రాఫిక్ ఆగిపోవడమే గాక, యాక్సి డెంట్లు అవుతున్నా అధికారులు ఈ గుంతలను పట్టించుకోకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వర్షాలు మొదలై ఈ గుంతలలో నీరు చేరి గుంత ఎక్కడ ఉంటుందో అర్థం కాని పరిస్థితిలో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి గుంతలను పూడ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, మండల సహాయ కార్యదర్శి కూరాకుల వెంకట శివయ్య, ఒప్పిచర్ల కార్యదర్శి ఇందూరు శ్రీనివాసరావు, కొదమగుండ్ల కార్యదర్శి మేకపోతు చిన్నకోటిరెడ్డి, గాలం శీను, సిహెచ్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

వెలగల శ్రీనివాసరావుకు నివాళి

విశాలాంధ్ర-అచ్చంపేట : అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు వెలగల శ్రీనివాసరావు అనారోగ్యంతో మరణించగా ఆ విషయం నాయకులు ద్వారా తెలుసుకున్న పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ శ్రీనివాసరావు కుమారుడు వెంకటేష్‌తో ఫోన్ ద్వారా తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాయకులు ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. నాయకులు ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, గ్రామ మాజీ సర్పంచ్ తాళ్లూరి లక్ష్మీనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవుల గురునాథం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొల్లమూడి పూర్ణచంద్రరావు, ఆవుల శ్రీనివాస్, వెలగాల ముత్యాలు, బోడపూడి మధు తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతుల ఆవిష్కరణ

విశాలాంధ్ర-రెంటచింతల : రెంటచింతలలో ఈ నెల 27న జరగనున్న రైతుకూలీ సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం గోడప్రతులను నేతలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, పద్మ, సత్తయ్య, సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు విస్మరిస్తున్న ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని ప్రైవేట్ స్కూల్స్‌లో అధిక ఫీజులు స్టడీ మెటీరియల్ కొనాలన్న ఆంక్షల్లో స్కూల్ యాజమాన్యాలలో ఎటువంటి మార్పు రాలేదని అఖిలభారత కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు అన్నారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయం శివయ్య భవన్లో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పట్టణంలో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు పిల్లలు తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజులు వసూళ్లపై పలు నిబంధనలపై గత సోమవారం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన తహశీల్దార్ కార్యాలయం ఎదుట రెండు గంటలపాటు ధర్నా నిర్వహించి ప్రైవేట్ స్కూల్స్ అధిక ఫీజులు వసూళ్లపై అఖిలపక్ష పార్టీల నేతలు ప్రసంగించారని నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ స్కూల్స్ వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. ఆ క్రమంలో విద్యాశాఖ అధికారి ధర్నా వద్దకు చేరుకున్నారు. సమస్యలు మొత్తం అఖిలపక్ష నేతలు మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. దీంతో ఆయన ప్రైవేట్ స్కూల్స్ పై తనిఖీలు నిర్వహించి, తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ, పట్టణంలో కార్పొరేట్ స్కూల్స్ హై స్కూల్స్ అధిక ఫీజులు వసూళ్లలో ఎటువంటి మార్పు రాలేదని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. తమ స్కూళ్లకు వచ్చే విద్యార్థుల ఆర్థిక పరిస్థితులను గుర్తించి ఫీజులు చెల్లించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రెడ్డి పోయిన ప్రసన్న, రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్.కె. నాయుడు, సీపీఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ పట్టణ కార్యదర్శి ఎం.సీతయ్య, ఏఐసీటీయు పట్టణ కార్యదర్శి యస్.కె. ఫిరోజ్, రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలు సరికాదు

విశాలాంధ్ర-అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం అనేక సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై పెనుభారాన్ని మోపడాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బైరా పట్నం రామకృష్ణ, సీపీఐ పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు, సీపీఎం ప్రాంత కార్యదర్శి బి.సూరిబాబు తీవ్రంగా వ్యతిరేకించారు. మండల కేంద్రమైన అమరావతిలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు, బి.సూరిబాబు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలతో పాటు అవసరంలేని స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై మోయలేని భారాలు మోపటాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రజలపై వేల కోట్ల రూపాయలు అదనపు భారాన్ని మోపటాన్ని దుయ్యబట్టారు. ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకు విద్యుత్ దొరుకుతున్నప్పటికీ మార్కెట్లో అధిక ధరతో కొనుగోలు చేయటం దుర్మార్గమని అన్నారు. అవసరం లేని స్మార్ట్ మీటర్ల పేరుతో రూ.17 వేల కోట్లు ప్రజలపై భారాన్ని మోపుతున్న రాష్ట్ర ప్రభుత్వ దుర్మార్గాన్ని సభ్యసమాజం వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్రంలో జల వనరులు సంపూర్ణంగా ఉన్నప్పటికీ మిగులు విద్యుత్ ఉండాల్సింది పోయి కరెంటు కోతలు విధించటం శోచనీయమన్నారు. గత ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు పెంచి కాలగర్భంలో కలిసిపోయిన చరిత్రని ఒక్కసారి గుర్తెరగాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ, సీపీఎం నాయకులు గాలం సాంబశివరావు, గోపి, శివశంకర్, ఎం.రాంబాబు, ఎ.పెద్దిరాజు, సీపీఎం నాయకులు ఎస్‌కే మొదిన్, అనిల్, భాష తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ చార్జీలు భారాన్ని తగ్గించాలని కోరుతూ కరెంట్ అధికారికి వినతిపత్రాన్ని అందించారు.

మహిళలపై అత్యాచారాలు, దాడులు అరికట్టాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన పూర్ణా నంద స్వామిపై కఠిన చర్యలు తీసుకో వాలని అఖిలపక్ష మహిళా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం సీపీఐ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలు దేరిన మహిళా నేతలు ఎన్ఆర్‌టీ సెంటర్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై నానాటికి అత్యాచారాలు, దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యాచారం జరిగితే నిందితులను బోనులో నిలబెట్టాల్సిన పోలీసులు, అధికార యంత్రాంగం తగు రీతిలో స్పందించడం లేదన్నారు. ప్రజలు బయటకి వచ్చి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తే వారిపై దాడులకు పాల్పడం దారుణమన్నారు. మహిళల సంరక్షణ కోసం చట్టాలను రూపొందించినా అవి రికార్డులకే పరిమితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై వరుసగా అత్యాచారాలు జరుగుతున్నా ప్రభుత్వంలో ఏ మాత్రం చలనంలేదని అన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకొచ్చినా వాటిని పగడ్బందీగా అమలు చేయకపోవడంతో మహిళలపై దాడులు ఇంకా కొనసాగుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు లలితకుమారి, రవణమ్మ, కుమారి, కీర్తి, పావని, వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌సీడీసీపై అవగాహన

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ఎస్.ఎస్.పి కాలనీ లోని ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు గురువారం వాలంటీర్స్‌కు లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెయిన్(ఎల్.సి.డి.సి) పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ పి ప్రభాకర్ మాట్లాడుతూ లెప్రసీ మైకో బ్యాక్టీరియా లేప్రే అను సూక్ష్మ క్రిమి వలన వచ్చు వ్యాధి మాత్రమే వస్తుందని మరియు ఈనెల 26 వ నుండి వచ్చేనెల 16వ తారీకు వరకు జరుగు కార్యక్రమములపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుటపై ప్రతి ఆరోగ్య కార్యకర్త ఆశా వాలంటీర్స్ ప్రతి ఇంటిని సందర్శించాలని కుష్టు వ్యాధి ముఖ్యమని చర్మానికి కళ్ళకు నరాలకు సోకుతుందని చర్మాలపై రాగి రంగు స్పర్శ లేని మచ్చలు ఉంటాయని కనుబొమ్మలు మరియు కనురెప్పలపై వెంట్రుకలు రాలిపోవడం కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండటం తెలియకుండానే కాళ్లు చేతులలో బొబ్బలు రావటం చేతులు వేళ్ళు కాలివేలు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావటం పై లక్షణాలను వివరించారు. అనుమానిత ఈ ఐదు లక్షణాలు ఉన్న వెంటనే పరిగణించి తగిన పరీక్షలు చేసి 5 మచ్చలు లోపు ఉంటే బహుళ ఔషధ చికిత్స (యమ్.డి.టి) తో ఆరు నెలలు చికిత్స చేస్తారు. పూర్తిగా నయమవుతుందని అలా అని ఐదు కంటే ఎక్కువ మచ్చలు ఉన్న 12 నెలలు(యమ్.డి.టి) తో క్రమం తప్పకుండా మందులు తీసుకుని మొదలు పూర్తిగా నివారణ అవుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పర్వీన్ బేగం, డాక్టర్ కౌశిక్, పి. ప్రభాకర్ రెడ్డి, హెచ్.ఐ. రత్నకుమారి, పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-వినుకొండ: పెద్ద కంచర్ల సచివాలయం పరిధిలోని పెద్ద కంచర్ల గ్రామం నందు 2వ రోజు గడప గడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి కి తిరుగుతూ, అర్హులైన ప్రజలకు వారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల యమ్.పి.పి పగడాల వెంకటరామిరెడ్డి మరియు మండల జెడ్.పి.టి.సి జడ్డ రామయ్య , వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మండల కన్వీనర్ లతో పాటు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వినుకొండ: ఏనుగుపాలెం గ్రామం లో కొంకేరు వాగు పై నిర్మిస్తున్నా బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు వారితో పాటుగా నియోజకవర్గ స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఏనుగుపాలెం గ్రామం లోని కొంకేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఈ గ్రామ ప్రజలు కోరగా, వారికి బ్రిడ్జి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించి 90 శాతం నిర్మాణ పనులను పూర్తి చేశామని, మిగిన పనులు కూడా త్వరగా పూర్తి చేసి ప్రారంభిస్తామని తెలిపారు. వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు. ఈ బ్రిడ్జి నిర్మాణం వలన ఇటు ఏనుగుపాలెం గ్రామం తో పాటు గా అటు పెరుమాళ్ళపల్లి గ్రామం వారికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకూరపాడు: అర్హత ఉన్నా సంక్షేమ పథకాలు అందని వారి సమస్యల పరిష్కారానికి సరైన వేదికగా జగనన్న సురక్ష కార్యక్రమం ఉంటుందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంపై ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణ తీరుపై చర్చించారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఈ నెల 23న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డీ లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. 24వ తేదీ నుంచి ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ కన్వీనర్లు ప్రతి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. సదస్సులోనే గ్రామ స్థాయిలో అర్హుల నుంచి పథకాల అందడంలో ఇబ్బందులను తెలుసుకోవాలని సూచించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు.. సరైన ధృవీకరణ పత్రాలు లేని వారు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చునన్నారు. గ్రామ స్థాయిలో పథకాల అమలులో సమస్యలు పరిష్కరించుకోవడానికి సరైన వేదికగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈ సాంబిరెడ్డి, బెల్లంకొండ మీరయ్య, చిలకా చంద్రయ్య, మస్తాన్ షరీఫ్, గఫూర్ కంకణాల, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ కానుక అందజేత

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: తుమ్మలచెరువు గ్రామంలో గురువారం ముస్లిం కుటుంబానికి కల్యాణ కానుకని చింతలపూడి బ్రదర్స్ అందించారు. ఈ సందర్భంగా షేక్ మొహిద్దీన్ భాషా నాగుల్‌బిల కుమార్తె, పెళ్లికూతురు ముబీనాకు బంగారపు ఉంగరంతో పాటు పట్టుచీర, సారెను డాక్టర్ అశోక్ కుమార్ ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి ఛారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అన్నయ్య, ఎన్నారై చింతలపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కల్యాణ కానుకని పార్టీలకు అతీతంగా కుల, మతాలు సాంప్రదాయలకు తగ్గట్లుగా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని గురజాల నియోజకవర్గ ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, చింతలపూడి బ్రదర్స్ అభిమానులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం...

విశాలాంధ్ర-పెదకూరపాడు: పార్టీ కోసం కృషి చేసిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్ అన్నారు. మండల పరిధిలోని కన్నెగండ్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కోరంపల్లి బ్రహ్మయ్య (70) కుటుంబాన్ని సర్పంచ్ కోరంపల్లి వెంకటరామయ్య, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ వేదులపురపు వీరయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు కోరంపల్లి నరేంద్ర, మాజీ గ్రామ సర్పంచ్ కోరంపల్లి వెంకట్రావు, ఉపసర్పంచ్ కొండపల్లి ఆంజనేయులు పరామర్శించి నివాళులర్పించారు.మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ తోడ్పాటుతో బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ముస్లిం మైనారిటీలపై పవన్ కపట ప్రేమ

విశాలాంధ్ర-దుగ్గిరాల : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఓట్ల కోసం ముస్లిం మైనార్టీలపై కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని విమర్శించారు. గురువారం దుగ్గిరాల ముర్తుజానగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతతత్వ బీజేపీతో ప్రయాణం సాగిస్తున్న పవన్ ముస్లింలకు అండగా ఉంటానని కాకినాడలో ముస్లిం ప్రతినిధులతో సమావేశంలో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తన మేనిఫెస్టోలో ముస్లింల రిజర్వేషన్ తొలగిస్తామని ప్రకటించినప్పుడు పవన్ ఎందుకు ప్రశ్నించలేకపోయారని నిలదీశారు. దేశ వ్యాప్తంగా మైనార్టీలకు వ్యతిరేకంగా బీజేపీ అనుబంధ సంఘాలు చేస్తున్న అరాచకాలను ఎందుకు అడ్డుకోలేక పోతున్నారని ప్రశ్నించారు. వన్ కళ్యాణ్ ముస్లిం మైనార్టీలపై నేడు ఎక్కడలేని ప్రేమ చూపితే నమ్మేందుకు తాము సిద్ధంగా లేమని ఆయన మాటలను విశ్వసించే పరిస్థితి లేదన్నారు. సమావేశంలో మైనార్టీ నేతలు షేక్ రషీద్, షేక్ జాన్ సైదా, షేక్ హుసేన్, పఠాన్ మస్తాన్ వలీ పాల్గొన్నారు.

ప్రజల అవస్థలు గుర్తించండి

విశాలాంధ్ర-గుంటూరు : పొన్నూరు రోడ్డులోని తూర్పు నియోజకవర్గ తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ప్రధానరహదారిపై మంచినీళ్ల పైప్ లైన్ పగిలి పెద్ద గుంట ఏర్పడితే ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఒక ప్రకటనలో అవేదన వ్యక్తం చేశారు. గత 15 రోజులుగా ఈ రహదారి గుండా ప్రయాణించే ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, మరమ్మతులు చేయించడానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యోగాతో శారీరక, మానసిక ఆనందం: అప్పారావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : యోగా చేయటం వలన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందవచ్చని ప్రముఖ యోగాచార్యులు, సెయింట్ ఆన్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఆర్.ఎ అప్పారావు అన్నారు. స్థానిక హిందూ ఫార్మసీ కళాశాలలో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా యోగాచార్యులు అప్పారావు విద్యార్థులతో సూర్య నమస్కారాలు, యోగాసనాలు చేయించి వాటి వల్ల కలిగే ఉపయోగాలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా అనేది ఒక సనాతన ధర్మమని అన్నారు. కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ 2014 డిశంబర్‌లో యూఎన్‌ఓ సమావేశంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రతిపాదన మేరకు జూన్ 21న ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా యోగాసనాలు చేయటం వలన తమ మేధాశక్తిని, జ్ఞాపక శక్తిని, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కెరవికుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.సీతారామయ్య, ఎన్‌సీసీ ఎన్‌ఓ సీహెచ్.అజిత్‌బాబు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు మంజూరు : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలో తొలివిడతగా 240 మంది విలేకరులకు అక్రెడిటేషన్లు మంజూరు చేయనున్నామని కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గురువారం నిర్వహించిన జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. కమిటీ 131 మంది ప్రింట్ మీడియా జర్నలిస్టులు, 101 మంది ఎలాక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల, 6 గురు ప్రభుత్వ మీడియా ప్రతినిధులు, ఇద్దరు వెటరన్ జర్నలిస్టులు కలుపుకుని మొత్తం 240 మంది అక్రెడిటేషన్ల దరఖాస్తులకు ఆమోదం తెలిపిందన్నారు. అర్హత కలిగి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సరిగా నింపని జర్నలిస్టులు, చిన్న పత్రికలు, పీరియాడికల్స్, కేబుల్ ఛానెళ్లకు మలి విడత కమిటీలో అక్రెడిటేషన్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఆర్వో వినాయకం, కమిటీ సభ్యులు లవ కుమార్ రెడ్డి, బుచ్చిబాబు, సుంకురెడ్డి బి.ఎన్ ప్రసాద్, కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ధనలక్ష్మి, జిల్లా ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ సునీల, కమిటీ కన్వీనర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల నుంచి తొలగించొద్దని వినతి

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లాలో ప్రభుత్వ సహకారంతో పనిచేస్తున్న కేజీబీవీ వసతి గృహ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్‌ను కలిశారు. సుమారు 30 మంది టీచర్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటిని కలిసి తమను ఉపాధ్యాయ విధుల నుంచి తొలగించవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవల ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో టీచర్లు, వార్డెన్లుగా పనిచేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. తమను కూడా ఉపాధ్యాయ విధుల్లో కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో మహిళా ఉపాధ్యాయులు కలసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తమకు ఉద్యోగ అవకాశాలను కొనసాగించాలని ఉపాధ్యాయినీలు కలెక్టర్‌ను వేడుకొన్నారు.

రూ.14లక్షల నిధులు దుర్వినియోగం

విశాలాంధ్ర-దుర్గి: ఉపాధి హామీ పనుల్లో రూ. 14,87,153లు నిధులు దుర్వినియోగం జరిగినట్లు డ్వామా పీడీ జోసఫ్ కుమార్ తెలిపారు. 2022 ఏప్రియల్ నుంచి 2023 మార్చి వరకు మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ,7,97,99,809లకు పనులు జరిగాయి. ఆ నిధులకు సంబంధించి ఈనెల 8వ తేదీ నుంచి సామాజిక తనిఖీ బృందాలు గ్రామాలకు వెళ్ళి క్షేత్ర స్థాయిలో పరిశీలించి గ్రామసభలు నిర్వహించారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ ప్రజావేదిక ఏర్పాటు చేశారు. సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో పరిశీలించిన అంశాలను డ్వామా పీడీ సమక్షంలో ప్రజావేదికలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా జోసఫ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ రికార్డులు సక్రమంగా పూర్తి చేయలేకపోవడంతో రూ.37,000 అపరాధ రుసుం విధించామని, రూ,2,35,240ల విలువగల జామ, ఇతర మొక్కలు కాలిపోయాని ప్రజావేదికలో సామాజిక తనిఖీ సభ్యులు తెలిపారని, మొక్కలు నాటిన పొలం వద్దకు వెళ్ళి విచారించాలని ఏపీడీని ఆదేశించారు. సంతకాలు, వేలిముద్రలు లేకపోతే రికవరీ తప్పదని, చూసుకోవలసిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లపై ఉందని, లేకపోతే ఫీల్డ్ అసిస్టెంట్లు రికవరీ తప్పదన్నారు. పెండింగ్ రికార్డులు అన్ని వారంలోగా పూర్తి చేయాలని సమయం ఇచ్చారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే విధుల నుంచి తొలిగిస్తామని హెచ్చరించారు. రికార్డులు నమోదు చేయని వారి జీతాలు ఆపాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ.సురేంద్రకుమార్, విజిలెన్స్ విజయకుమారి, ఎంపీడీఓ కె.సమతావాణి, ఎస్ఆర్‌పీ వెంకటేశ్వర్లు, ఏపీఓ చినవెంకటేశ్వర్లు, ఈఓఆర్డీ గుప్తా, పీఆర్ ఎఈ వెలుగొండా రెడ్డి, కార్యాలయ అడ్మిన్ స్టేషన్ ఆఫీసర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

రైతులకు వరం రైతు భరోసా కేంద్రాలు

విశాలాంధ్ర-రెంటచింతల : వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాల సేవలను రైతులు ముంగిట అందించుటకు రైతు భరోసా కేంద్రాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ కుర్రా సాయిమార్కొండారెడ్డి తెలిపారు. మిట్టగుడిపాడు, గోలి రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్న విత్తనాలను, ఎరువులను ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని, మట్టి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులు పండించే ప్రతి పంటను వ్యవసాయ సహాయకులచేత తప్పనిసరిగా ఏ సర్వేలో ఏ పంట వేసింది ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలని, అలా చేసుకున్న ప్పుడు అనుకోకుండా పంటలకు ఏమైనా నష్టం వాటిల్లినప్పుడు ప్రభుత్వం వారు ఇచ్చే నష్ట పరిహారం రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. త్వరలో ప్రతి ఒక్క కౌలు రైతు తప్పనిసరిగా సీసీఆర్సీ(కౌలు కార్డు)ను భూ యజమాని అంగీకారంతో పొంది కౌలు కార్డు ద్వారా లభించే ప్రయోజనాలను రైతు భరోసా కేంద్రం ద్వారా పొందవచ్చునని తెలిపారు. ఏఓ బోయపాటి బ్రహ్మ రెడ్డి, మిట్టగుడిపాడు, గోలి సర్పంచ్‌లు గొట్టం వెంకటేశ్వరరెడ్డి, మున్నా చంద్రం, ఎంపీటీసీ సభ్యురాలు పాముల సంపూర్ణమ్మ, వీఏఏ గొట్టం లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

యోగాసనాలతో ఆయురారోగ్యం

విశాలాంధ్ర-క్రోసూరు : ప్రతిఒక్కరూ యోగాసనాల ద్వారా ఆయురారోగ్యం పొందవచ్చని క్రోసూరు మండల ఈఓపీఆర్డీ శివరామయ్య అన్నారు. మండల కేంద్రమైన క్రోసూరులో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో తొమ్మిదవ అంతర్జాతీయ యోగా దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు అందుబాటులో ఉన్న ప్రతి ఒక్కరికి ఉదయం 5:30 గంటల నుంచి 7 గంటల వరకు యోగాసనాలను నేర్పించడం జరుగుతుందని, ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శివరామయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్రమశిక్షణ అలవాటు చేసుకోవడము ద్వారా శరీరము, మనసు మధ్య అనుసంధానంగా యోగ దోహదపడుతుందన్నారు. కుల, మత బేధాలు లేకుండా ప్రతిఒక్కరూ యోగాసనాలను నేర్చుకోవాలని కోరారు. ప్రతి సచివాలయాన్ని, పంచాయతీ కార్యాలయాన్ని యూనిట్‌గా తీసుకొని ఆయా కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగస్తుల ద్వారా కొద్దిపాటి యోగాసనాలను నేర్పించడానికి కృషి చేస్తామన్నారు. కొంకాయల వీరాంజనేయరెడ్డిని కోఆర్డినేటర్‌గా నియమించి ఆసక్తిగల యువకులకు ప్రతి ఒక్క గ్రామ సచివాలయంలో యోగా శిక్షణను ఇప్పించి ఒక సరికొత్త ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు శివరామయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆర్టీసీ నూతన ఆర్ఎం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ఆర్టీసీ నూతన ఆర్ఎంగా నియమితులైన ఎం.రవికాంత్ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫాను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫాకు పుష్పగుచ్ఛాలు అందజేశారు. ముస్తఫాను కలిసిన వారిలో గుంటూరు-1 డిపో మేనేజర్ రామకృష్ణ, గుంటూరు-2 డిపో మేనేజర్ అబ్దుల్ సలాం తదితరులు ఉన్నారు.

చైతన్య రథయాత్రలో ఎమ్మెల్యే గొట్టిపాటి

విశాలాంధ్ర-అద్దంకి : పర్చూరు నియోజకవర్గంలో గురువారం జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, బాపట్ల మాజీ ఎంపీ శ్రీరామ్ మాల్యాద్రి, చీరాల నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి ఎంఎం కొండయ్య పాల్గొన్నారు.

కౌలు రైతులు పత్రాలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పర్చూరు: కౌలు రైతులు పత్రాలను తీసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహనరావు తెలిపారు. మండలంలోని చెరుకూరు, పర్చూరు ఆర్బీకేలలో సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని తెలిపారు. మండలానికి 40 శాతం రాయితీపై మూడు డ్రోన్లు ఇస్తామని తెలిపారు. ఈ నెలాఖరుకు ఈకేవైసీ చేయించుకున్నవారికి రైతు భరోసా రూ.6 వేలు వస్తాయని తెలిపారు. జీలుగ విత్తనాలను 50 శాతం రాయితీపై అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ రామ్మోహనరెడ్డి, వీఆర్‌ఓ హుస్సేన్, వీఏఏలు నాగబాబు, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని బైకిస్ట్ మృతి

విశాలాంధ్ర-అద్దంకి : ద్విచక్రవాహనాన్ని ఆటో ఢీకొని వాహన చోదకుడు మృతి చెందిన సంఘటన అద్దంకి తిమ్మాయపాలెం రోడ్డులో గురువారం ఉదయం జరిగింది. అందిన వివరాల మేరకు మండలం లోని తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన వెంగలశెట్టి శ్రీనివాసరావు (34) ద్విచక్రవాహనంపై అద్దంకి వస్తుండగా మార్గ మధ్యలో భవనాశి కాలువ వద్ద ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య,కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుని భార్య నాగజ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎసై ప్రవీణ తెలిపారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

విశాలాంధ్ర-అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో చక్రాయపాలెంకు చెందిన ఏలూరి సింగారావు కుమారుడు డాక్యుమెంట్ రైటర్ ఏలూరి పవన్ సౌజన్యంతో గురువారం మండలంలోని చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆరువేల విలువైన 12 కుర్చీలను వితరణ చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి చిన్ని మురళీ కృష్ణ, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించండి

విశాలాంధ్ర-బల్లికురవ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థతో అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సేవలు అందించాలని తహశీల్దార్ కే రవిబాబు సూచించారు.గురువారం మండల పరిధిలోని అంబడిపూడి గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించారు. సమస్యలను పరిష్కరించమని వచ్చే ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ తహశీల్దార్, వీఆర్వో ఉన్నారు.

కౌలు రైతులకు అవగాహన

విశాలాంధ్ర-బల్లికురవ : మండల పరిధిలోని కొనిదెన,కొప్పరపాలెం గ్రామాలలోని రైతు భరోసా కేంద్రంలో గురువారం భూయజమానులు, కౌలు రైతులకు పంట సాగుకు పత్రాలపై, కౌలు రైతు కార్డులపై మండల వ్యవసాయ అధికారి ఎస్వీపి కుమారి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ కౌలు రైతులు రైతు కార్డు పొందడం ద్వారా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే పథకాలకు అర్హత ఉంటుందన్నారు. సాగు హక్కు పత్రం కాలపరిమితి కేవలం 11 నెలలు మాత్రమే అన్నారు. రైతులు గత ఏడాది సాగుచేసిన భూమి ఈ సంవత్సరం కూడా సాగు చేసుకుంటే గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి రెన్యువల్ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, వీఆర్వోలు, వీఏఏలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

తప్పిన రైలు ప్రమాదం

విశాలాంధ్ర-చీరాల: మండలంలోని ఈపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ సమీపంలో రైలు పట్టా విరిగిపోయింది. ఈ విషయాన్ని చూసిన గ్రామానికి చెందిన హేమ సుందర బాబు అనే అతను రైల్వే ప్రతినిధులకు సమాచారాన్ని అందజేసి అటుగా వస్తున్న సంఘమిత్ర రైలును నిలుపుదల చేశారు. దీంతో పెద్ద పెను ప్రమాదమే తప్పింది. అనంతరం రైల్వే అధికారులు సిబ్బంది సాయంతో ట్రాక్ మరమ్మతుల పనులు పూర్తి చేసి యథావిధిగా రైళ్లను పునరుద్ధరించారు. సుమారు 40 నిమిషాల పాటు పలు రైళ్లు రాకపోకలకు అంతరాయం కలిగింది. పెను ప్రమాదం తప్పడంతో పలువురు అతన్ని అభినందించారు.

చైతన్య రథయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అద్దంకి : రాష్ట్ర ప్రజలకు భరోసానిస్తూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మెనిఫెస్టోను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర శుక్రవారం మార్టూరు హైవే నుండి గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్ వరకు జరుగనున్న నేపథ్యంలో రథయాత్రకు అద్దంకి నియోజకవర్గం నుంచి తెదేపా నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని యాత్రను జయప్రదం చేయాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెదేపా శ్రేణులకు గురువారం ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

వర్షం కోసం విరాటపర్వం పారాయణం

విశాలాంధ్ర-అద్దంకి : పవిత్ర పుణ్యక్షేత్రం సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో గురువారం సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ఆలయ పూజారులు విరాటపర్వం పారాయణం నిర్వహించారు. కార్య క్రమంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సుభద్ర పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణలకు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు తాకట్టు

సీపీఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ

విశాలాంధ్ర-చీరాల: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 8సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై సుమారు రూ.50 వేల కోట్ల భారం వేసిందని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. సీపీఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చీరాల ఎన్‌జీఓ భవన్లో పెంచిన విద్యుత్ ఛార్జీలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణలకు రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ఈ ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. దేశంలో కొన్ని రాష్ట్రా లు విద్యుత్ చార్జీలు పెంచలేదని, ఎప్పుడో 2014 నుండి2019 మధ్య ఎక్కువ విద్యుత్ వినియోగించుకున్నా రన్న సాకుతో ఇప్పుడు చార్జీలు వసూలుచేయటం ఎంత వరకు న్యాయమనేది ఈ ముఖ్యమంత్రి ఆలోచించాలని విద్యుత్ రంగంలో పెద్ద కుంభకోణం జరుగుతోందని అన్నారు. ప్రజలకు స్మార్ట్ మీటర్లు అవసరం లేకపోయినా బలవంతంగా స్మార్ట్ మీటర్లు బిగించాలంటున్నారని కొన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటరు ధర సుమారు రూ.7,100 నుండి రూ.8వేల వరకు ఉంటే మన రాష్ట్ర ప్రజలు స్మార్ట్ రూ.36,970 కొనుగోలు చేసుకొని బిగించుకోవాల్సిందే నని బలవంతం చేయడం ఎంత వరకు న్యాయమో ఆలోచించాలని అన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు, ఇళ్లకు బిగించే మీటర్లు అన్నీ అదానీ మేలు కోసమేనని, సంస్కరణలో భాగంగా విద్యుత్ను అదానీ కంపెనీకి అప్పగించినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలు పడి ప్రజలపై భారాలు విపరీతంగా మోపుతున్నారని ప్రతి రాజకీయ పార్టీలు విద్యుత్ కుంభకోణాలను నిశితంగా పరిశీలించాలని అన్నారు. వినియోగదారుల ఆందోళనలకు రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు పూర్తి మద్దత్తును తెలపాలని, అవసరమైతే మరో విద్యుత్ ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపరచవలసిన బాధ్యత నాయకత్వం, మేధావులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి వెంకటేశ్వర్లు, సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు, వ్యవసాయ సంఘం నాయకులు జెల్లి భాగ్య శ్రీధర్, ప్రజా వేదిక నాయకులు గుమ్మడి ఏసురత్నం, సీఐటీయూ నాయకులు వసంతారావు, కేవీపీఎస్ నాయకులు జయరాజు, ఏఐటీయూసీ నాయకులు అచ్యుతుని బాబురావు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి: ఎస్పీ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ప్రతి ఒక్కరూ అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ ఆదేశించారు. వార్షిక తనిఖీలో భాగంగా గురువారం చందోలు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ముందుగా సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి స్టేషన్ పరిసరాలను, ఎస్.హెచ్.ఓ, రైటర్, కంప్యూటర్ గదులను, కేస్ ప్రాపర్టీ భద్రపరిచిన గదిని పరిశీలించారు. అనంతరం ఆయన చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని సచివాలయ మహిళ పోలీసులు, పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై సిబ్బందికి ఉన్న శాఖ పరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది నిర్వహిస్తున్న విధులు గురించి, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి నేరాలు జరుగుతున్నాయి, రౌడీలు సస్పెక్ట్ లు, పాత నేరస్తులు ఎవరు ఉన్నారు, వారి కదలికలు గురించిన వివరాలను, స్థల వివాదాలు, కుటుంబ తగాదాలు, వర్గ విభేదాలు గురించిన సమాచారాన్ని, గతంలో ఎటువంటి నేరాలు జరిగినాయి, అందులో ముద్దాయిలు ఎవరు బాధితులు ఎవరు వారి ప్రస్తుత జీవన విధానం వంటి విషయాల గురించి విపులంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వార్షిక తనిఖీలో భాగంగా చందోలు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశామన్నారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలలో జరుగుతున్న నేరాల గురించి, వాటిని కట్టడి చేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి, ఎస్.హెచ్.ఓ, సిబ్బంది, గ్రామ సచివాలయ మహిళా పోలీసుల పనితీరును గురించి సమీక్షించామన్నారు. చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు సంభవించే ప్రదేశాల గురించి, ఆ ప్రదేశాలలో తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షిస్తున్నామన్నారు. గతంతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలను, రోడ్డు ప్రమాదాల వలన గాయపడే వారి సంఖ్య, మృతి చెందే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగామన్నారు. ఎక్కువ సంఖ్యలో దిశ యాప్ లను డౌన్లోడ్ చేయించడంతో వారిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ అవరణలో మామిడి మొక్కలను నాటారు. డి.ఎస్.పి టి.వెంకటేశ్వర్లు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్, సి.సి హరి కృష్ణ, చందోలు ఎస్ఐ రాజశేఖర్, కర్లపాలెం ఎస్ఐ శివయ్య, చందోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళ పోలీసులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన సీఈసీ ప్రిన్సిపల్

విశాలాంధ్ర-వేటపాలెం: తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్‌ను చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ కలిశారు. యువగలం పాదయాత్రలో భాగంగా తిరుపతి జిల్లా డెక్కలి సమీపంలో ఉన్న లోకేష్‌ను కలసి మాట్లాడారు. ఈసందర్భంగా 17 వందల కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసిన లోకేషను రవికుమార్ అభినందించారు. లోకేష్ ప్రత్యేక వాహనంలో ఇద్దరు ఏకాంతంగా 15 నిమిషాలుపైగా మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా చీరాలకు సంబంధించిన పలు అంశాలు చర్చకి వచ్చినట్లు తెలిసింది. చీరాలలో పార్టీ పరిస్థితి, బలోపేతానికి తీసుకోవలసిన చర్యలు, స్థానిక నాయకత్వం పనితీరు తదితర అంశాల గురించి చర్చించినట్లు సమాచారం. 2004 ఎన్నికల్లో తెలుగుదేశం తరఫున ఎమ్మెల్యే టికెట్ ఆశించిన రవికుమార్ పార్టీలో క్రియాశీలంగా వ్యవహరించారు. సినీ దిగ్గజం, అప్పటి ఎంపీ రామానాయుడి అనుచరుడిగా కొనసాగారు. ప్రస్తుతం చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్‌గా ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా లోకేష్ బృందం నుంచి రవికుమార్‌కు ఆహ్వాన అందింది. చీరాల రాజకీయాలపై, పరిస్థితులపై మంచి పట్టున్న రవికుమార్‌కు లోకేష్ ప్రతేకంగా సమయం కేటాయించి మాట్లాడటం చీరాల రాజకీయాల్లో చర్చ నియాంశంగా మారింది. అంతేకాదు తిరిగి రాజకీయాల్లో క్రీయాశీలకంగా వ్యవహరిస్తూ టిడిపి బలోపేతానికి కృషి చేయాలని లోకేష్ సూసించినట్లు తెలిసింది.

పంట సాగు హక్కు పత్రాలు తీసుకోవాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం దేవినూతల గ్రామ పంచాయతీలో కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలు తీసుకునే విధానంపై అవగాహన కార్యక్రమాన్ని రైతు భరోసా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అందించుట కోసం ఈ పత్రాలు ఏర్పాటు చేశారు అని అన్నారు. ఈ పత్రం పొందాలంటే భూ యజమాని పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, యజమాని అంగీకారం ఉండాలని అన్నారు. రక్తసంబంధీకులకు వర్తించదని, ఈ పత్రంతో ఎరువులు, విత్తనాలు, పంట నష్టపరిహారం పొందవచ్చును అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు అయితే రైతు భరోసా కూడా పొందవచ్చును అని అన్నారు. కౌలు రైతులు ఆర్ బి కే సిబ్బందిని, విఆర్ఓలను సంప్రదించి పంట సాగు హక్కు పత్రాలు తీసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల వ్యవసాయ అధికారిణి ఐ సుమతి, ఆర్ బి కే సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కాలువల మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేయాలి

మంత్రి మేరుగు నాగార్జున

విశాలాంధ్ర - బాపట్ల : రైతులకు మేలు జరిగేలా సాగునీటి కాలువల మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన అధికారులు చేపట్టాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. జల వనరుల సలహా మండలి సర్వసభ్య సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. ఆయకట్టు భూములకు సాగునీరు అందించేలా అధికారులు ప్రణాళికతో పనిచేయాలని మంత్రి నాగార్జున చెప్పారు. రైతులకు అనుకూలంగానే అధికారులు పనిచేయాలన్నారు. గతంలో ఎదురైన సమస్యలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఒక నెల ముందుగానే సాగునీటిని విడుదల చేసిందన్నారు. పంటల సాగు కోసం రైతులు సమాయత్తమవుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో పంట కాలువలు, చెరువుల గట్లు బలోపేతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. పంటల సాగుకు రైతులు సిద్ధం అవుతున్న తరుణంలోనూ మమ్మతు పనులు పూర్తి చేయకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. సకాలంలో పనులు చేయకపోతే రైతులకు ప్రయోజనం కలగడం కంటే నష్టం అపారంగా ఉంటుందన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులను అనుసంధానిస్తూ కాల్వల మరమ్మతు పనులు చేస్తే మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తించి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులకు నష్టాన్ని తగ్గించే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. కాలువల పూడికతీత, తూటి కాడ, గుర్రపు డెక్క తొలగింపు, కాల్వల మరమ్మతు పనులు నేటికీ ప్రారంభించక పోతే గుత్తేదారులపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. క్షేత్రస్థాయిలో లస్కర్లు లేని విషయాన్ని అధికారులు గుర్తించి సమస్యలు పునరావృతం గాకుండా చూడాలన్నారు. అధికారిక, అనధికారిక ఆయకట్టు భూములకు జిల్లాలో నీటి తీరువా పన్నులు వసూలు చేస్తేనే కాల్వల నిర్వహణకు నిధులు ఉంటాయన్నారు. ఎత్తిపోతల పథకాల నిర్వహణ, పర్యవేక్షణను అధికారులు విస్మరించారని, ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సాగు నీటి కాలువల మరమ్మతు పనులను అధికారులు శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. జూలై నెలలో నారుమడులు వేసుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. వర్షాలు, వరదలు రాకముందే జిల్లాలో చేపట్టిన పనులన్నీ పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన 700 క్యూసెక్కుల నీటితో ముందుగా సమర్ స్టోరేజ్ ట్యాంకులను నింపిన తదుపరి తాగునీటి అవసరాలకు వినియోగించాలన్నారు. జిల్లాలో 3.79 ఎకరాల ఆయకట్టు భూములలో పంటలు సాగవుతున్నాయన్నారు. 40చిన్న సాగు నీటి ట్యాంకులు ఉండగా 8,381.85 ఎకరాలు ఆయకట్టు భూములు ఉన్నాయన్నారు. 93 ఎత్తిపోతల పథకాలు నడుస్తుండగా వాటి కింద 1.13 లక్షల ఎకరాలు సాగుతున్నాయని వివరించారు. ఆయా ప్రాంతాల డిమాండ్ ఆధారంగా రైతు భరోసా కేంద్రాలలో ముందస్తుగా వాటిని సమకూర్చాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డిఆర్‌ఓ కె.లక్ష్మీశివజ్యోతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దశరథ మహరాజు పాల్గొన్నారు.

నేతన్న నేస్తం నిబంధనలు సడలింపుపై సీఎంకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-వేటపాలెం : పందిళ్లపల్లి గ్రామంలో నేతన్న నేస్తం లబ్ధిదారుల ఫీల్డ్ విజిట్ లో సచివాలయం వెల్ఫేర్ మరియు వాలెంటీర్ లతో దేవాంగ కార్పోరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నేతన్న నేస్తం పథకం అమలు చేయటానికి ధరఖాస్తు స్వీకరణ తో పాటు ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుందని, సచివాలయాల అధికారులు కొత్త నిబంధనలు ప్రకారం గత లబ్ధిదారులు కూడా జీఎస్‌టి. బిల్లులు మాస్టర్ వీవర్ ధ్రువీకరణ పత్రాలు కావాలని అడుగుతున్నారు అని నేతన్నలు ఆందోళన చెందుతూ సమస్యను మా దృష్టికి తెచ్చారని, ఈ సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి కొత్త నిబంధనలు సడలించాలని విజ్ఞప్తి చేసిన వెంటనే నిబంధనలు సడలించమని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సిఎం జగనన్నకు చేనేతల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. నేతన్నలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా నిబంధనలు సడలించడం జరిగిందని చేనేతలకు తెలుపుతూ ఇంకా నేతన్న నేస్తం పథకం అమలులో ఏదైనా సమస్య వస్తే మా దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికీ నేతన్న నేస్తం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి సచివాలయ వెల్ఫేర్ అధికారి కేనన్యా, వాలెంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు, భూ యజమానులకు అవగాహన

విశాలాంధ్ర - మార్టూరు : మండలంలోని బొబ్బేపల్లి, రాజుగారిపాలెం గ్రామాలలో కౌలు రైతు భూ యజమానులు కు అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. సహాయ వ్యవసాయ సంచాలకులు కె.వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకునేందుకు వారికీ అవగాహనా కలిగించేందుకు జూన్ 20 నుంచి జూన్ 28 వరకు ప్రతి రైతు భరోసా కేంద్రం పరిధిలో గ్రామా సభలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో కౌలు రైతులని ముందుగా గుర్తించి వారు ఎవరి భూములు సాగు చేస్తున్నారు. ఆ భూయజమానులకు అవగాహన కలిగించి కౌలు రైతులందరికీ సి సిఆర్‌సి కార్డులు గ్రామా రెవిన్యూ అధికారి ద్వారా మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. కౌలు రైతులకు కౌలు కార్డు ఇవ్వటం వలన భూయజమానికి ఎటువంటి నష్టం ఉండదని తెలిపేరు. కౌలు కార్డు కేవలం 11 నెలలు కాలపరిమితి కలిగి ఉంటుందని కౌలు రైతుకి కేవలం పంట మీద హక్కు కలిగి ఉంటుందని తెలిపేరు. మండల వ్యవసాయాధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు భూసారం పెంచుకోవడానికి ప్రభుత్వం 50% రాయితీ పై జనము, జీలుగ, పిల్లిపేసార ఇస్తుందని తెలిపేరు. నమోదు చేయించుకున్న రైతులకు రెండు రోజుల లోగా విత్తనాలను ఇవ్వటం జరుగుతుందని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో గ్రామా వ్యవసాయ సిబ్బంది నిరోష, దీక్షిత్ , వి ఆర్ ఓ రోశయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

నర్సరీ యజమానులకు అవగాహన

విశాలాంధ్ర - మార్టూరు: మార్టూరు మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు గురువారం జిల్లా లోని అందరు నర్సరీ యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి జెన్నెమ్మ మాట్లాడుతూ నర్సరీ చట్టం 2010 ప్రకారం జిల్లాలో నర్సరీలు వేసుకొని నారు ఉత్పత్తి చేస్తున్న వారందరూ ఉద్యాన శాఖ కింద లైసెన్సులు తీసుకొని నిర్వహణలో బిల్లులు, ఉద్యాన శాఖ తరపున ఇచ్చిన రిజిస్టర్లు అన్ని నిర్వహించాలని తెలియజేశారు. మార్టూరు వ్యవసాయ సహాయకులు కె వి శ్రీనివాస రావు మాట్లాడుతూ విత్తనాలు కొన్న బిల్లులు అన్ని నర్సరీ లైసెన్స్ పొందిన పేరు మీద తీసుకొని నిర్వహణ చేయాలని కోరారు.

సమష్టిగా కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం

విశాలాంధ్ర - నిజాంపట్నం : చేయి చేయి కలుపుదాం - కుష్టు వ్యాధిని నిర్మూలిద్దామని కూచినపూడి పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ప్రణవీ, డాక్టర్ ఉషారాణీలు పిలుపునిచ్చారు. కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడానికి నిర్వహించవలసిన కార్యక్రమాలపై గురువారం మండలంలోని కూచినపూడి పీహెచ్సీలో ఏఎన్ఎం లు, అశా వర్కర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-బల్లికురవ : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్నారని దానిలో భాగంగానే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నారని శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని నక్కబొక్కలపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మహిళలు హారతులిచ్చి చైతన్యకు ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాల అందుతున్న తీరును,గ్రామ వాలంటీర్లు,అధికారుల పనితీరు గ్రామంలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో సుమారు 40 లక్షల రూపాయలతో చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు చూసి ఓర్వలేక వారి ఉనికి కాపాడుకోవడానికి ప్రభుత్వం పై బురదలుతున్నారని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో ఏ ఒక్కరు ఇల్లు లేని వారి ఉండకూడదని లక్ష్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తూ పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు.గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం కోసం గ్రామాలలోని ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ సచివాలయాలు నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షులు సంతమాగులూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చింతల పేరయ్య,ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి,గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల బలిరామయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు షేకు శ్రీనువలి, ఎంపీడీవో కృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ హనుమంత రావు, దివ్య రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

ప్రజల ఆస్తులు ధ్వంసం చేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్రంలో ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దుయ్యబట్టారు. గురువారం భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా కారంచేడు నుండి పర్చూరు బొమ్మల సెంటర్ వరకు ట్రాక్టర్లు, బైకులతో ర్యాలీ నిర్వహించారు. మీనీ స్టేడియం వద్ద సెల్ఫీ దిగి ప్రభుత్వ వైఫల్యాలను ఏలూరి తెలిపారు. బొమ్మల సెంటర్‌లో ఎన్‌టీఆర్, అంబేద్కర్, వంగవీటి రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైజంక్షన్ వద్ద ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి అన్నదానం నిర్వహించారు. నూతలపాడులనో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్‌కు టీడీపీ ప్రకటించిన మినీ ఎన్నికల ప్రణాళికను ప్రజలకు తెలపటానికి, ప్రభుత్వ అరాచక పాలనపై ప్రజలను చైతన్య పరచటానికి ఈ యాత్ర దోహదపడుతుందని తెలిపారు. రానున్న ఎన్నికలలో టీడీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తచేశారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ ఎంపీ శ్రీరామ్ మాల్యాద్రి, బాపట్ల ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌ను సందర్శించిన ప్రెస్ డైరెక్టర్

విశాలాంధ్ర-చీరాల: ఏపీ మోడల్ స్కూల్ ను గవర్నమెంట్ టెక్స్ట్ బుక్ ప్రెస్ డైరెక్టర్ కే రవీంద్ర నాథ్ గురువారం సందర్శించారు. ప్రతి క్లాసులోని విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ నూతనంగా ప్రారంభించిన సీబీఎస్‌ఈ సిలబస్ ప్రకారం మారిన టెక్స్ట్ బుక్‌లోని అంశాల గురించి వివరించారు. జేవీకే కిట్లు అందినాయ లేదా అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తపరచారు. తదనంతరం బాలికల హాస్టల్ సందర్శించి వసతులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ అందరూ సమిష్టిగా పనిచేసి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల విద్యాశాఖ అధికారిని సుధారాణి, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జే సరళ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

రైతు కార్డులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-వేటపాలెం: మండలంలోని దేశాయిపేట 1,3,4 రైతు భరోసా కేంద్రాలకు సంబంధించి రైతులకు (సి.సి.ఆర్.సి) కౌలు రైతు కార్డులు గురించి అవగాహన సదస్సు దేశాయిపేట-1లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రతి కౌలు రైతు గుర్తింపు కార్డు తీసుకోవాలని, ప్రభుత్వం అందించే పథకాలకు అర్హత పొందాలని సూచించారు. అలాగే దేశాయిపేట - 2 రైతు భరోసా కేంద్రం నందు గొలకారం సిద్ధులు గారికి కౌలు గుర్తింపు కార్డు జారీ చేశారని ఇంకా కౌలు గుర్తింపు కార్డు తీసుకోవాలనుకునే వారు గ్రామ రెవెన్యూ అధికారి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌ని సంప్రదించాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్, గ్రామ రెవెన్యూ అధికారి నవ్య వాణి, శివారెడ్డి, రిజ్వాన పర్వీన్, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.మనీషా, ఎం..శిరీష, కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన కల్పించండి

విశాలాంధ్ర-పర్చూరు: జగనన్న సురక్ష పథకంపై గ్రామస్తులకు అవగాహన కలిగించాలని తహశీల్దార్ కె.సంధ్యశ్రీ తెలిపారు. మండలంలోని చెరుకూరు సచివాలయంను గురువారం సందర్శించారు. గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని ఆమె సూచించారు. రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని అన్నారు. సమయ పాలన పాటించాని సూచించారు. కేంద్రాల నిర్వహణ సక్రమంగా ఉండాలని తెలిపారు. వీరివెంట కార్యదర్శి కొసనా సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

భూసేకరణపై విచారణ

విశాలాంధ్ర-అద్దంకి : విజయవాడ-బెంగుళూరు గ్రీన్‌ఫీల్డ్ రోడ్డులో ముప్పవరం నుంచి కొడికొండ వరకు నిర్మించనున్న జాతీయ రహదారిలో అద్దంకి సమీపంలో నామ్ రోడ్డు క్రాసింగ్ వద్ద ఇంటర్ ఛేంజ్ సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు భూసేకరణకు సంబంధించి గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రైతులతో ఆర్డీవో సరోజిని సమావేశం నిర్వహించారు. భూసేకరణ అవార్డు విచారణ వివరాలను రైతులకు తెలియ జేశారు. ప్రభుత్వ విలువకు రెండున్నర రెట్లు పరిహారం అందించనున్నట్లు తెలిపారు.రైతులు మాత్రం ప్రస్తుతం ఆప్రాంతంలో ఉన్న ప్రైవేట్ మార్కెట్ ప్రకారం పరిహారం ఇవ్వాలని ఆర్డీవోను కోరారు.

కౌలు రైతు కార్డులు అందజేత

విశాలాంధ్ర - వేమూరు : కౌలు రైతు కార్డు ద్వారా కౌలు రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయని మండల వ్యవసాయ అధికారి సునీత తెలియజేశారు. గురువారం మండలంలోని కాకర్లమూడి చదలవాడ గ్రామాల్లో కౌలు రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కూచిళ్లపాడు చదలవాడ గ్రామ సర్పంచులు గాజుల వెంకటసుబ్బయ్య, రమేష్, కెప్టెన్ శీను ఎంపీటీసీ సభ్యులు ఏఈఓలు రైతులుపాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకంపై శిక్షణ

విశాలాంధ్ర - చీరాల రూరల్: స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జగనన్న సురక్ష పథకంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 23వ తేదీ ముఖ్యమంత్రి యాప్ ప్రారంభించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం ప్రారంభమవుతుంది. దరఖాస్తు చేసుకున్న ప్రజలకు ఉచితంగా కులం, ఆదాయం, జనన, మరణ ధృవ పత్రాలు, సర్వే, పొజిషన్ సేవలను అధికారులు, వాలంటీర్లు వారి గృహాల వద్దకే స్వయంగా వెళ్లి అందించనున్నారు అని తెలిపారు.